05-03-2024 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - మీరు శరీర సహితంగా అన్ని వస్తువుల నుండి మమకారాన్ని తొలగించి వేయాలి, ఎప్పుడైతే ఆత్మలైన మీరు పావనముగా, కర్మాతీతులుగా అవుతారో అప్పుడు ఇంటికి వెళ్ళగలుగుతారు"

ప్రశ్న:- ఆత్మకు ఏ విషయము గురించి చాలా భయం కలుగుతుంది మరియు ఆ భయం ఎందుకు ఉంది?

జవాబు:- ఆత్మకు శరీరమును వదలడానికి ఎంతో భయం కలుగుతుంది ఎందుకంటే ఆత్మకు శరీరము పట్ల మమకారము ఏర్పడిపోయింది. ఎవరైనా దుఃఖం కారణముగా శరీరాన్ని వదలాలి అనుకున్నా కానీ తాను తన పాప కర్మల శిక్షలనైతే అనుభవించాల్సే వస్తుంది. సంగమములో పిల్లలైన మీకు ఏ భయమూ లేదు. మేము పాత శరీరాన్ని వదిలి బాబా వద్దకు వెళ్తాము అని మీకు ఇంకా సంతోషము ఉంటుంది.

ఓం శాంతి. మధురాతి-మధురమైన పిల్లలకు అర్థం చేయించడం జరిగింది - ఒకటేమో జ్ఞానము, ఇంకొకటి భక్తి. డ్రామాలో ఇది నిశ్చితమై ఉంది. డ్రామా ఆదిమధ్యాంతాల గురించి ఇంకెవరికీ తెలియదు. పిల్లలైన మీకైతే తెలుసు. సత్యయుగములో మరణము అంటే భయం ఉండదు. మేము ఒక శరీరాన్ని వదిలి ఇంకొక శరీరాన్ని తీసుకోవాలని వారికి తెలుసు. దుఃఖము, ఏడుపు మొదలైనవాటి విషయం లేదు. ఇక్కడ మరణం అంటే భయం ఉంటుంది. శరీరాన్ని వదలాలంటే ఆత్మకు దుఃఖము కలుగుతుంది, భయపడుతుంది ఎందుకంటే ఎంతైనా ఇంకొక జన్మ తీసుకుని దుఃఖాన్నే అనుభవించాలి. మీరు సంగమయుగ వాసులు. ఇప్పుడు తిరిగి వెళ్ళాలి అని పిల్లలైన మీకు తండ్రి అర్థం చేయించారు. ఎక్కడికి? ఇంటికి. అది భగవంతుని ఇల్లు కదా. ఇదేమీ ఇల్లు కాదు, ఎక్కడైతే భగవంతుడు మరియు పిల్లలైన మీరు, ఆత్మలు ఉంటారో, దానినే ఇల్లు అని అంటారు. అక్కడ ఈ శరీరము ఉండదు. ఏ విధముగా మనుష్యులు మేము భారత్ లో ఉంటాము, ఇంట్లో ఉంటాము అని అంటారో, అలాగే మీరు కూడా - మేము అనగా ఆత్మలమైన మేము అక్కడ మా ఇంట్లో ఉంటాము అని అంటారు. అది ఆత్మల ఇల్లు, ఇది జీవాత్మల ఇల్లు. దానిని ముక్తిధామము అంటారు. తాము భగవంతుడిని కలుసుకోవాలని అక్కడికి వెళ్ళేందుకు మనుష్యులు పురుషార్థం చేస్తారు. భగవంతుడిని కలుసుకోవడానికి ఎంతో సంతోషము ఉండాలి. ఈ ఆత్మకు సంబంధించిన శరీరము ఏదైతే ఉందో, దీని పట్ల ఆత్మకు ఎంతో మోహము ఏర్పడి ఉంది, అందుకే ఏ చిన్న అనారోగ్యము మొదలైనవి వచ్చినా - శరీరము దూరమైపోతుందేమోనని భయం కలుగుతుంది. అజ్ఞాన కాలములో కూడా భయం ఉంటుంది. ఈ సంగమయుగ సమయంలో, ఇప్పుడు తిరిగి తండ్రి వద్దకు వెళ్ళాలని మీకు తెలుసు, కావున భయపడే విషయము లేదు. తండ్రి చాలా మంచి యుక్తిని తెలియజేసారు. పతిత ఆత్మలు నా వద్దకు ముక్తిధామంలోకి రాలేవు. అది పవిత్ర ఆత్మల ఇల్లు. ఇది మనుష్యుల ఇల్లు. ఈ శరీరము 5 తత్వాలతో తయారవుతుంది, కావున 5 తత్వాలు ఇక్కడ ఉండేందుకు లాగుతూ ఉంటాయి. ఆకాశము, జలము, వాయువు... ఇవి లాగుతూ ఉంటాయి. అక్కడ (మూలవతనములో) ఈ తత్వాలు లేవు. ఇవి విచార సాగర మథనము చేసేందుకు యుక్తులు. ఆత్మ ఈ ఆస్తిని తీసుకుంది కావున శరీరము పట్ల మమకారము ఏర్పడింది. లేకపోతే ఆత్మలమైన మనం అక్కడి నివాసులము. ఇప్పుడు మళ్ళీ అక్కడికి వెళ్ళేందుకు పురుషార్థం చేస్తాము. ఎప్పుడైతే మీరు పవిత్ర ఆత్మలుగా అవుతారో అప్పుడు మీకు మళ్ళీ సుఖము లభిస్తుంది, దుఃఖము అన్న మాటే ఉండదు. ఈ సమయంలో ఇది దుఃఖధామము. పై నుండి కిందికి వచ్చి పాత్రను అభినయించేందుకు 5 తత్వాలు కూడా లాగుతాయి. ప్రకృతి ఆధారమును తప్పకుండా తీసుకోవాల్సి ఉంటుంది. లేకపోతే ఆట కొనసాగలేదు. ఈ సుఖ-దుఃఖాల ఆట తయారై ఉంది. మీరు సుఖములో ఉన్నప్పుడు 5 తత్వాల శరీరము పట్ల మమకారము ఉండదు. అక్కడ పవిత్రముగా ఉంటారు. శరీరము పట్ల అంతగా మమకారము ఉండదు. ఈ 5 తత్వాల పట్ల మమకారమును కూడా వదిలివేస్తారు. మనం పవిత్రముగా అయితే అక్కడ శరీరాలు కూడా యోగబలముతో తయారవుతాయి అందుకే మాయ ఆకర్షించదు. అక్కడి మన శరీరము యోగబలంతో కూడుకున్నది కావున అక్కడ దుఃఖమే ఉండదు. డ్రామా ఎంత అద్భుతముగా తయారై ఉంది. ఇవి కూడా చాలా సూక్ష్మంగా అర్థం చేసుకోవాల్సిన విషయాలు. ఎవరైతే మంచి వివేకవంతులుగా ఉన్నారో మరియు సేవలో తత్పరులై ఉంటారో, వారే మంచి రీతిలో అర్థం చేయించగలరు. తండ్రి అంటారు - ధనము ఇచ్చినా ధనము తరగదు. దానం చేస్తూ ఉన్నట్లయితే ధారణ కూడా జరుగుతుంది. లేకపోతే ధారణ జరగడం కష్టము. రాయడం వలన ధారణ జరిగిపోతుందని భావించకండి, రాసి ఇతరుల కళ్యాణం కొరకు పాయింట్లను పంపించినట్లయితే అది వేరే విషయము. కానీ స్వయం గురించైతే అవి పనికిరావు. కొందరైతే కాగితంపై రాసి ఊరికే పడేస్తారు. నేను వ్రాస్తున్నాను, అది మళ్ళీ ఉపయోగపడుతుందా అని

కూడా లోలోపల తెలివి ఉండాలి. రాసి పడేస్తే దాని వలన ఏమి లాభముంది. ఇది కూడా ఆత్మ తనను తాను మోసం చేసుకున్నట్లే. ఇది ధారణ చేయవలసిన విషయము. బాబా ఏమైనా రాసినదానిని కంఠస్థం చేసారా. తండ్రి అయితే రోజూ అర్థం చేయిస్తూ ఉంటారు. మొట్టమొదట మీకు తండ్రితో సంబంధం ఉండాలి. తండ్రి స్మృతి ద్వారానే మీ ఆత్మ పవిత్రముగా అవుతుంది. ఆ తర్వాత అక్కడ కూడా మీరు పవిత్రముగా ఉంటారు. ఆత్మ మరియు శరీరము రెండూ పవిత్రముగా ఉంటాయి. మళ్ళీ ఆ శక్తి అంతమైపోయినప్పుడు 5 తత్వాల బలము ఆత్మను లాగుతుంది. ఆత్మకు ఇంటికి వెళ్ళేందుకు శరీరాన్ని వదలాలని మనసు కలుగుతుంది. వాస్తవానికి ఇందులో సంతోషించాలి. మీరు పావనంగా అయ్యి, వెన్న నుండి వెంట్రుకను తీసినట్లుగా శరీరాన్ని వదులుతారు.

పిల్లలైన మీరు శరీర సహితముగా అన్ని వస్తువుల నుండి మమకారాన్ని తొలగించివేయాలి. ఆత్మలమైన మనం శరీరము లేకుండా వచ్చాము, పవిత్రముగా ఉండేవారము. ఈ ప్రపంచము పట్ల మమకారము ఉండేది కాదు. అక్కడ శరీరాన్ని వదిలినప్పుడు ఎవరూ ఏడవరు. ఎటువంటి కష్టమూ ఉండదు, అనారోగ్యమూ ఉండదు. శరీరము పట్ల మమకారము ఉండదు. ఆత్మ పాత్రను అభినయిస్తుంది, ఒక శరీరము వృద్ధాప్యంలోకి వస్తే, పాత్రను అభినయించేందుకు మళ్ళీ ఇంకొక శరీరాన్ని తీసుకుంటుంది. అక్కడ అసలు రావణ రాజ్యమే ఉండదు, కావున ఈ సమయంలో - బాబా వద్దకు వెళ్ళాలి అని మనసు కలుగుతుంది. బాబా అంటారు - నన్ను స్మృతి చేయండి. ఈ జ్ఞానం బుద్ధిలో ఉంది. తండ్రి అంటారు - పవిత్రముగా అయి రావాలి. ఇప్పుడైతే అందరూ పతితులుగా ఉన్నారు, అందుకే 5 తత్వాల బొమ్మ పట్ల మోహం ఏర్పడింది, దీనిని వదలాలని మనసు కలగదు. లేదంటే నిజానికి శరీరము వదలాలి మరియు మనం బాబా వద్దకు వెళ్ళిపోవాలి అని వివేకం చెప్తుంది. మనం పావనంగా అయి తండ్రి వద్దకు వెళ్ళాలని ఇప్పుడు పురుషార్థము చేస్తున్నాము. బాబా అన్నారు - మీరు నా వారిగా ఉండేవారు, ఇప్పుడు మళ్ళీ నన్ను స్మృతి చేసినట్లయితే ఆత్మ పవిత్రముగా అవుతుంది, మళ్ళీ ఈ శరీరాన్ని ధారణ చేయడంలో కూడా ఏ కష్టమూ ఉండదు. ఇప్పుడు శరీరము పట్ల మోహము ఉంది కావుననే డాక్టర్ మొదలైనవారిని పిలుస్తారు. మీకు సంతోషము ఉండాలి - మేము బాబా వద్దకు వెళ్తాము. ఈ శరీరముతో ఇప్పుడు మనకు సంబంధం లేదు. ఈ శరీరము పాత్రను అభినయించేందుకు లభించింది. అక్కడ ఆత్మ మరియు శరీరము రెండూ చాలా ఆరోగ్యముగా ఉంటాయి. దుఃఖము అన్న మాటే ఉండదు. మరి పిల్లలు ఎంతగా పురుషార్థము చేయాలి. ఇప్పుడు మనం బాబా వద్దకు వెళ్తాము. ఈ శరీరాన్ని వదిలి ఎందుకు వెళ్ళకూడదు? కానీ ఎప్పటివరకైతే యోగమును జోడించి పవిత్రముగా అవ్వరో, కర్మాతీత స్థితి ఏర్పడదో, అప్పటివరకూ వెళ్ళలేరు. ఈ ఆలోచన అజ్ఞానీ మనుష్యులకు రాదు. పిల్లలైన మీకు వస్తుంది. ఇప్పుడు మనం వెళ్ళాలి. మొదట ఆత్మలో శక్తి ఉంటుంది, సంతోషము ఉంటుంది. ఎప్పుడూ భయం ఉండదు. ఇక్కడ దుఃఖము ఉంది, అందుకే మనుష్యులు భక్తి మొదలైనవి చేస్తారు. కానీ తిరిగి వెళ్ళే మార్గము అయితే తెలియదు. అక్కడికి వెళ్ళే మార్గాన్ని ఒక్క తండ్రే తెలియజేస్తారు. మనం బాబా వద్దకు వెళ్ళాలి అని సంతోషము ఉంటుంది. తండ్రి అర్థం చేయిస్తారు - ఇక్కడ మీకు శరీరము పట్ల మోహం ఉంది. ఈ మోహాన్ని తొలగించివేయండి. ఇది 5 తత్వాల శరీరము, ఇదంతా మాయ. ఈ కళ్ళతో ఆత్మ ఏదైతే చూస్తుందో, అంతా మాయే మాయ. ఇక్కడ ప్రతి వస్తువులోనూ దుఃఖము ఉంది. ఎంతటి అశుద్ధత ఉంది. స్వర్గములో శరీరము కూడా ఫస్ట్ క్లాస్ గా ఉంటుంది, మహళ్ళు కూడా ఫస్ట్ క్లాస్ అయినవి లభిస్తాయి. అక్కడ దుఃఖము అన్న మాటే ఉండదు. ఆట ఏ విధంగా రచించబడి ఉంది. ఇది ఆలోచనలోకి రావాలి కదా. ఇంకేమీ అర్థం కాకపోయినా సరే, ఈ విధంగా చెప్పండి - తండ్రిని స్మృతి చేసినట్లయితే వికర్మలు వినాశనమవుతాయి, స్వర్గములోకి వెళ్ళిపోతారు. మనము ఆత్మలము. ఈ శరీరం రూపీ తోక తర్వాత లభించింది, ఇందులో మనమెందుకు చిక్కుకుని ఉన్నాము? తండ్రి అర్థం చేయిస్తారు - దీనిని రావణ రాజ్యం అంటారు. రావణ రాజ్యంలో అంతా దుఃఖమే దుఃఖము ఉంటుంది. సత్యయుగములో దుఃఖము యొక్క మాటే ఉండదు. ఇప్పుడు బాబా స్మృతితో మనం శక్తిని తీసుకుంటాము ఎందుకంటే బలహీనంగా అయిపోయాము. దేహాభిమానము అన్నింటికన్నా బలహీనం చేస్తుంది. కావున తండ్రి అర్థం చేయిస్తారు - ఈ డ్రామా తయారై ఉంది. ఇది ఆగదు. మోక్షము మొదలైనవాటి విషయమే లేదు. ఇది తయారై తయారుచేయబడి ఉన్న డ్రామా. జరగరానిది ఏదైనా జరిగినా కానీ చింతించాల్సిన అవసరం లేదు, ఎందుకంటే ఇది నిశ్చితమై ఉన్న సృష్టి నాటకము, ఏది ఎలా జరగాలని ఉందో అలాగే జరుగుతుంది... అని అంటారు. ఏదైతే గతించిపోయిందో అది మళ్ళీ జరగాల్సిందే. చింతించే విషయమే లేదు. సత్యయుగములో జరగరానిది ఏదీ జరగదు. ఇక్కడ చింత పట్టుకొని ఉంది. తండ్రి అంటారు - ఇది డ్రామా. ఈ విధంగా మీరు నా వద్దకు చేరుకుంటారు అని తండ్రి మార్గాన్ని అయితే తెలియజేసారు. వెన్న నుండి వెంట్రుకను తీసినట్లుగా ఉంటుంది. కేవలం మీరు నన్ను స్మృతి చేసినట్లయితే ఆత్మ పవిత్రముగా అవుతుంది. పావనంగా అయ్యేందుకు ఇంకే యుక్తి లేదు. మనం రావణ రాజ్యంలో కూర్చున్నామని ఇప్పుడు మీరు అర్థం చేసుకున్నారు. అది ఈశ్వరీయ రాజ్యము. ఈశ్వరీయ రాజ్యము మరియు

అసురీ రాజ్యము యొక్క ఆట. ఈశ్వరుడు వచ్చి ఏ విధంగా స్థాపన చేస్తారు అనేది ఎవరికీ తెలియదు. తండ్రినే జ్ఞానసాగరుడు అని అంటారు. వారే వచ్చి అన్నీ అర్థం చేయిస్తారు. ఇప్పుడు మీరు మొత్తం జ్ఞానమంతా అర్థం చేసుకుంటున్నారు, మళ్ళీ ఈ జ్ఞానమంతటినీ మర్చిపోతారు. ఏ చదువు ద్వారానైతే మనం ఈ పదవిని పొందుతామో, అదంతా మర్చిపోతాము. స్వర్గములోకి వెళ్ళగానే ఈ జ్ఞానం మాయమైపోతుంది. భగవంతుడు ద్వికిరీటధారులుగా ఎలా తయారుచేసారు, అదేమీ తెలియదు. వీరికి కూడా ఇంతకుముందు తెలియదు అంటే వేరే శాస్త్రాలు మొదలైనవి చదివేవారికి ఎలా తెలుస్తుంది. వారికి అది టచ్ అవ్వదు కూడా. మీకు వచ్చి వినగానే వెంటనే టచ్ అవుతుంది. ఇదంతా గుప్తము. తండ్రి వినిపిస్తారు, ఇదేమైనా కనిపిస్తుందా? అర్థమవుతుంది, అలాగే ఆత్మను ఏమైనా చూసారా? ఆత్మ ఉంది అని భావిస్తారు. దివ్య దృష్టి ద్వారా చూడడం జరుగుతుంది. బాబా అంటారు - చూడడం ద్వారా ఏమి అర్థం చేసుకోగలరు. ఆత్మ అయితే చిన్న బిందువు. అనేక ఆత్మలు ఉన్నాయి. మీరు 10-20 ఆత్మలను కూడా సాక్షాత్కారంలో చూస్తారు. ఒకదానిని చూసినంత మాత్రాన ఏమీ తెలియదు. అర్థం కూడా చేసుకోలేరు. ఎంతోమందికి సాక్షాత్కారం కలుగుతుంది. అది ఆత్మనా లేక పరమాత్మనా అన్నది ఎలా తెలుస్తుంది? ఆ తేడా తెలియదు. కూర్చుని-కూర్చునే చిన్న-చిన్న ఆత్మలు కనిపిస్తాయి. అది ఆత్మనా లేక పరమాత్మనా అన్నది ఏమైనా తెలుస్తుందా.

ఇంత చిన్నని ఆత్మలో ఎంతటి శక్తి ఉంది అన్నది ఇప్పుడు మీకు తెలుసు. ఆత్మ యజమాని, ఒక శరీరాన్ని వదిలి పాత్రను అభినయించేందుకు ఇంకొక శరీరములోకి ప్రవేశిస్తుంది. ఇది సృష్టి అద్భుతము! శరీరము అనారోగ్యంపాలైనా లేక ఎవరైనా దివాలా తీసినా, దీని కన్నా శరీరము వదలడమే మంచిది అని భావిస్తారు. ఆత్మ వెళ్ళిపోతుంది, దుఃఖం నుండి విముక్తునిగా అవుతుంది. కానీ పాపాల భారం ఏదైతే తలపై ఉందో అదెలా దూరమవుతుంది? స్మృతి ద్వారా పాపాలు వినాశనమవ్వాలి అని మీరు పురుషార్థం చేస్తారు. రావణుని కారణముగా చాలా పాపాలు జరిగాయి, వాటి నుండి విముక్తులుగా అయ్యే మార్గాన్ని తండ్రి తెలియజేస్తారు. కేవలం నన్ను స్మృతి చేస్తూ ఉండండి అని వారు చెప్తారు. స్మృతి చేస్తూ-చేస్తూ శరీరాన్ని వదలాలి. మీ పాపాలు మొదలైనవన్నీ సమాప్తమైపోతాయి. స్మృతి చేయడం కూడా అంత సులువేమీ కాదు. నన్ను స్మృతి చేయాలంటే మాయ మిమ్మల్ని ఎంతగానో విసిగిస్తుంది. ఘడియ-ఘడియ మరిపింపజేస్తుంది. బాబా వారి అనుభవాన్ని కూడా వినిపిస్తారు. నేను ఎంతగానో ప్రయత్నిస్తాను. అయినా కానీ మాయ ఆటంకాలు వేస్తూ ఉంటుంది. ఇద్దరమూ తోడుగా, కలిసే ఉన్నాము. కలిసి ఉన్నా కూడా ఘడియ-ఘడియ మర్చిపోతాను. ఇది చాలా కష్టము. ఘడియ-ఘడియ ఎవరెవరో గుర్తుకొస్తూ ఉంటారు, ఫలానా వారు గుర్తుకొస్తూ ఉంటారు. మీరైతే చాలా మంచి పురుషార్థము చేస్తారు. కొందరైతే గొప్పలు చెప్పుకుంటూ ఉంటారు. 10-15 రోజులు చార్టు రాసి వదిలేస్తారు, ఇందులో చాలా జాగ్రత్త వహించాల్సి ఉంటుంది. ఎప్పుడైతే పవిత్రముగా అవుతారో, కర్మాతీత అవస్థకు చేరుకుంటారో, అప్పుడు విజయాన్ని పొందుతారు అని భావిస్తారు. ఇది ఈశ్వరీయ లాటరీ కదా. బాబాను స్మృతి చేయడము - ఇది స్మృతి యొక్క దారము. ఇది బుద్ధి ద్వారా అర్థం చేసుకోవాల్సిన విషయము. మేము బాబాను స్మృతి చేస్తున్నాము అని అంటారు కానీ బాబా అంటారు - అసలు స్మృతి చేయడమే రాదు. పదవిలో కూడా తేడా అయితే ఉంటుంది కదా. రాజ్యం ఏ విధంగా స్థాపన అయ్యింది. మీరు అనేక సార్లు రాజ్యం చేసారు, మళ్ళీ పోగొట్టుకున్నారు. బాబా ప్రతి 5,000 సంవత్సరాల తర్వాత చదివిస్తారు. మళ్ళీ రావణ రాజ్యంలో మీరు వామ మార్గంలోకి వెళ్ళిపోతారు. ఎవరైతే దేవతలుగా ఉండేవారో, వారే మళ్ళీ వామ మార్గంలో పడిపోతారు, కావున తండ్రిని స్మృతి చేయడానికి చాలా గుహ్యమైన విషయాలను వినిపిస్తారు. ఇది చాలా సహజము. శరీరాన్ని వదిలి తండ్రి వద్దకు వెళ్ళిపోతారు. నన్ను తెలుసుకున్నప్పుడే యోగబలము ద్వారా వికర్మలు వినాశనమవుతాయి. అది చివరిలోనే జరుగగలదు. కానీ తిరిగి అయితే ఎవరూ రారు. ఎవరు ఏమి చేసినా కానీ, యథార్థ యోగమును నేనే వచ్చి నేర్పిస్తాను. మళ్ళీ అర్ధకల్పం యోగబలము నడుస్తుంది. అక్కడైతే అపారమైన సుఖాన్ని అనుభవిస్తారు. భక్తి మార్గంలో మనుష్యులు ఏమేమి చేస్తూ ఉంటారు. ఎప్పుడైతే తండ్రి వచ్చి జ్ఞానాన్ని ఇస్తారో, అప్పుడిక భక్తి ఉండదు. జ్ఞానం ద్వారా పగలు వస్తుంది, అప్పుడిక ఏ కష్టమూ ఉండదు. భక్తి అనగా రాత్రి, ఎదురుదెబ్బలు తింటూ ఉంటారు. అక్కడైతే దుఃఖము యొక్క మాటే ఉండదు. ఇక్కడి యొక్క మొక్కలు ఎవరైతే ఉంటారో, ఈ విషయాలన్నీ వారి బుద్ధిలో కూర్చుంటాయి. ఇవి చాలా సూక్ష్మమైన విషయాలు, ఇది అద్భుతమైన జ్ఞానము, దీనిని తండ్రి తప్ప ఇంకెవరూ అర్థం చేయించలేరు. అర్థం చేసుకునేవారు చాలా కొద్దిమందే ఉంటారు. ఇది డ్రామాలో నిశ్చయించబడి ఉంది. ఇందులో ఏ మాత్రమూ తేడా ఉండదు. పరమాత్మ చేయలేనిది ఏముంది! అని మనుష్యులు భావిస్తారు. కానీ భగవంతుడు అయితే రావడము ఒక్కసారే వస్తారు, వారు వచ్చి మీకు స్వర్గానికి మార్గాన్ని చూపిస్తారు.

ఇప్పుడు పిల్లలైన మీ బుద్ధి ఎంత విశాలంగా అయ్యింది. ఇక్కడ వీరిరువురూ కలిసి ఉన్నారు. వీరు (బ్రహ్మ) కూడా

ఎవరినైనా చూసినప్పుడు, శాంతి దానమును ఇవ్వాలి అని భావిస్తారు. చూసిన వెంటనే - వీరు మన వంశానికి చెందినవారా కాదా? అన్నది తెలిసిపోతుంది. నాడిని చూడడము సేవాధారులైన పిల్లల పని. ఒకవేళ మన కులానికి చెందినవారై ఉంటే శాంతిస్తారు. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. పావనంగా అయి తండ్రితోపాటు ఇంటికి వెళ్ళేందుకు ఈ 5 తత్వాల బొమ్మ పట్ల మమకారాన్ని పెట్టుకోకూడదు. శరీరాన్ని వదలాలి అన్న భయమును తొలగించివేయాలి.

2. స్మృతి యాత్ర యొక్క చార్టును చాలా జాగ్రత్తగా పెంచుతూ ఉండాలి. యోగబలం ద్వారా ఆత్మను పావనంగా తయారుచేసుకొని, కర్మాతీతముగా అయి ఈశ్వరీయ లాటరీని గెలవాలి.

వరదానము:- సిద్ధిని స్వీకరించేందుకు బదులుగా సిద్ధి యొక్క ప్రత్యక్ష ఋజువును చూపించే శక్తిశాలీ ఆత్మా భవ
ఇప్పుడు మీ అందరి సిద్ధి యొక్క ప్రత్యక్ష రూపము కనిపిస్తుంది. ఏదైనా పాడైన కార్యమైనా సరే, మీ దృష్టితో, మీ సహయోగముతో సహజంగా పరిష్కారమవుతుంది. అవును, ఇది అయిపోతుంది అని మీరేమీ సిద్ధి రూపముతో అనరు. కానీ మీ డైరెక్షన్ స్వతహాగా సిద్ధిని ప్రాప్తి చేయిస్తూ ఉంటుంది, అప్పుడు ప్రజలు త్వరత్వరగా తయారవుతారు, అన్ని వైపుల నుండి పక్కకు వచ్చి మీ వైపుకు వస్తారు. ఈ సిద్ధి యొక్క పాత్ర ఇప్పుడు నడుస్తుంది కానీ ముందు సిద్ధిని స్వీకరించకుండా ఉండే అంతటి శక్తిశాలిగా అవ్వండి, అప్పుడు ప్రత్యక్షత జరుగుతుంది.

స్లోగన్:- అవ్యక్త స్థితిలో స్థితులై మిలనమును జరుపుకున్నట్లయితే వరదానాల భాండాగారము తెరుచుకుంటుంది.